Contains 8 Ullāsās. The 8th Ullāsa as found in this Ms. forms the 9th according to the Ms: described under No. 1290 ante.

Same work as the above.

(వి-వి.) —

అసమగ్రము. అష్టమోల్లాసము లేదు. నవమోల్లాసమే అష్టమోల్లాసముగా నిందున్నది. వ్రాఁత మంచిది. తప్పులు లేవు. శైథిల్యము, గ్రంథ పాతములు లేవు 1831 వ సం॥ జూలై నెల 18 వ తేది నిదిమాతృకతో సరిచూడఁబడినదట !

పూర్వము వోలె.

No. 1296. కావ్యాలంకారసంగ్రహము.

KĀVYĀLAṄKĀRASAṄGRAHAMU.

Substance, palm-leaf. Size, 17½ × 1½ inches. Pages, 124. Lines, 6 on a page. Character, Telugu. Condition, good. Appearance, not old. Mode of writing, good but not free from mistakes.

Complete.

This is written on the lines of the Sanskrit work Pratāparudrīya. The hero of this work is Nṛsiṁhabhūpati son of Ōbanṛpāla and Lakkamāmba, sister of Aḷiya Rāmarāya. The whole work is written in praise of Nṛsimhabhūpati.

The author is Mūrtikavi. He is supposed to be no other than Rāmarājabhūṣaṇa, the author of Vasucaritra.

Beginning:

శా. శ్రీలీలావతి దా నురో మణిసభాసింహాసనత్కౌస్తుభా
వేలాభాప్రతిబింబితాంగియయి నన్ వేరొక్కతెం దాల్చినాఁ
డా లేయంచుఁ దలంచునో యనియమందానందుఁడై లక్ష్మి నే
వేళం గౌఁగిటఁ జేర్చు శౌరి నరసోర్వీనాథునిం బ్రోవుతన్.

* * * *

వ. . . . . . నానావిధఖానాధిక సేనాంబు నిధానానువమానాహవమానామితామోఘువైఖరీ పరీతబరిదసపాద సప్తాంగహారుండును, భోజరాజవంశ సంభవుండును లక్కాంబా గర్భపావనుండును . . . ఓబ భూపాల పుత్త్రవరుండును గడి దుర్గస్థాపనాచార్యుండును, సత్యభాషా హరిశ్చంద్రుండును నగు నృసింహక్షితీంద్రుండొక్కనాఁడు.

* * * *

సీ. శతలేఖి నీపద్యసంధాన ధౌరేయు
ఘటికాశతగ్రంథ కరణధుర్యు
నాశుప్రబంధ బహుధాభిజ్ఞనోష్ఠ్యని
రోష్ఠ్యజ్ఞునచలజిహ్వావ్యాక్తినిపుణుఁ
దత్సమభాషావితానజ్ఞ బహుపద్య
సాధితవ్యస్తాక్షరీధురీణు
నేకసంధోచిత శ్లోకభాషాకృత్య
చతురు నోష్ఠ్య నిరోష్ఠ్య సంకరజ్ఞు.

నమితయమకాశుధీ ప్రబంధాంకసింగ
రాజసుతతిమ్మరాజిపుత్త్రి ప్రసిద్ధ
సరస వేంకటరాయ భూషణసుపుత్త్రి
ననుబుధవిధేయు శుభమూర్తినామధేయు.

క. కనుఁగొనిదయామరందము
కనుదమ్ములఁ గ్రమ్మనుచిత గౌరవలీలా
ఘనతర గభీరభాషల
ననియె నరసింహుఁడభిన వానందముతోన్.

సీ. బాణవేగంబును భవభూతిసుకుమార
తయు మాఘు శైత్యంబు దండిసమత
యలమయూరసువర్ణకలన చోరునియర్థ
సంగ్రహమ్ము మురారిశయ్య నేర్పు
సోమప్రసాదంబు సోమయాజులనియ
మంబు భాస్కరుని సన్మార్గఘటన
శ్రీనాథునిపద ప్రసిద్ధధారాశుద్ధి
యమరేశ్వరుని సహస్రముఖదృష్టి

నీక కలదటుగాన ననేకవదన
సదన సంచారఖేదంబు సడలుపఱిచి
భారతీదేవినీజిహ్వ బాదుకొనియె
మూర్తి కవిచంద్ర ! విఖ్యాత కీర్తిసాంద్ర !

* * * *

(కృతిపతి వంశము.)



తరువాత పద్యము చూచునది.

గీ. ఇట్లు సుగుణాభిరాముఁడైయెనయుమూర్తి
ఘనుఁడు సింగక్షితీంద్రుండు తనుభజింప
నెలమి భీమార్జునులు గొల్వనింపుమీఱు
ధర్మసుతుమాడ్కిఁదగునొబ్బధరణివిభుఁడు.

సీ. ఘనభుజాశౌర్య రాఘవుఁడు రాఘవదేవ
ధరణీశుఁడే రాజు తాతతాత
నరనుతుఁడైన పెన్నమరాజు సౌజన్య
ధన్యుఁడే రాజన్య తాతతండ్రి
అమితవైభవుఁడైన యఱ్ఱకోటి బుక్కభూ
తలనాథుఁ డేరాజు తండ్రితండ్రి
అసమానదానవిద్యాధురంధరుఁడగు
రామరాజేంద్రుఁ డేరాజు తండ్రి.
అట్టి సోమాన్వయా శీతాంశుం డనఁగ
నమరు శ్రీరంగవిభుపుత్రి యై చెలంగు
లక్కమాంబను పరియించి [illegible]తలీల
నమ్మహా[illegible] సోదరు లధికయశులు.

క. [illegible] నరసింహ, తిమ్మను
బాణవేగ[illegible]ఁడు, రామనృపతి, యెఱతిమ్మధరా
[illegible]ంక టేంద్రుఁడు
భూనాయక తిలకులగుచుఁ బొల్తురు ఘనులై.

* * * *

సీ. ఖలు, నతిద్రోహి, సలకయతిమ్మని హరించి
సకలకరాట దేశంబునిలిపె
నతని వర్ధితునిఁ దత్సుతునిఁబట్టముగట్టి
కుతుపన మల్లికా (మలకని) క్షోణినిలిపె.
పదిలు డై రామూరు ముదుగల్లు కప్పంబు
సేయఁగాచి సపాదుసీమ నిల్పె
శరణన్న మలక నిజాముని కభయంబొ
సంగి తదీయ రాజ్యంబునిలిపె.
నవనియంతయు రామరాజ్యంబుసేసె
తనగుణంబులు కవికల్పితములుగాగ

నల వెవఁచియింప సత్కావ్యములుగ వెలయ
భూమి నొకరాజ మాత్రుఁడే రామవిభుఁడు.

* * * *

క. ఈ రాజమణుల సోదరి
వైరాజిలు లక్కమాంబ యమృతాశనధా
త్రీరుహముల కైదింటికి
నారయఁదోఁ బుట్టువగురమాంగన పగిదిన్.

* * * *

క. పౌలోమికి నింద్రునకుమ
హాలిశాకృతి జయంతుఁ డాత్మజుఁడైన
ట్లాలక్కమాంబకో బన్న
పాలునకు నృసింహధరణిపతి జనియించెన్.

* * * *

క. అతఁడిలరామయ తిమ్మ
క్షితిపతి సత్పుత్త్రుఁడగుచుఁ జెలువొందుగుణా
న్వితుఁడగు తిరుమలధాత్రీ
పతితనయం దిరుమలాంబఁ బరిణయమయ్యెన్.

* * * *

గీ. ఆ మగువయందు నరసింహభూమి విభుఁడు
రసిక సారంగరాజు శ్రీ రంగరాజుఁ
గనియె ననఘుని దేవకీ కాంతయందు
ఘనుఁడు వసుదేవుఁ డచ్యుతుఁ గన్న పగిది.

* * * *

సీ. గీ. నిలువ నేర్చిన నాఁటనుండియు విరోధి
నృపతి సేనాపతుల గెల్చి నిలువ నేర్చె
నరసవిభుని సిరంగ భూనాథవిభుఁడు
ప్రబలెఁ బ్రబలుచునున్నాఁడు ప్రబలఁగలఁడు.

* * * *

క. గర్విత బరీదసేనా
సర్వస్వహానివార్యశౌర్యునకు సమి

ఢ్గూర్వహాస పాదభయదా
ఖర్వమహా విజయభేరికా భాంకృతికిన్.

క. పీనసమలారు స్థాపన
మానితకరుణా ప్రసంగమాంగళ్యునకున్
ధీనిధికి నృహరి చరణ
ధ్యానవిధానావధాన ధౌరేయునకున్.

క. తొరగంటి దుర్గ రాజ్య
స్థిర సింహాసన నిదానదీక్షానిధికిన్
వరయంత్రమత్స్య భేదన
బిరుదోద్దండునకు గండభేరుండునకున్.

* * * *

End :

శా. మక్కామండువ పండువా భయదదోర్దామాహత్యధాటీమహా
తుక్కార ప్రతిరుద్ధభూభువన హిందూ రాజ్య సంస్థాపనా
ప్రాక్షద్యోతకులోత్థితధ్వజపట ప్రాయఃప్రసన్నద్యశ
స్సాక్షీకృత శర్వ కంకణ నమస్యా జాలకోలాహలా !

* * * *

Colophon :

ఇది శ్రీ హనుమత్ప్రసాదలబ్ధ కవితాసారసారస్వతాలంకార నిరంకుశ ప్రతిభాబంధుర ప్రబంధ వచనరచన ధురంధర ప్రబంధాంక వేంకటరాయ భూషణ సుపుత్త్రి తిమ్మరాజ పౌత్త్రి సకల భాషా విశేష నిరుపమావధాన శారదామూర్తి మూర్తి ప్రణీతంబైన నరసరాజ భూపాలీయంబనఁదద్రాజనామధేయాంకితంబై పొల్చు కావ్యాలంకార సంగ్రహంబను మహా ప్రబంధంబునందు అర్థాలంకార విభాగంబును సంకర సంసృష్టి నిర్ణయంబును నన్నది సర్వంబును పంచమాశ్వాసము.

గ్రంథాంతమందిట్లు గలదు :—

" ప్రమోదూత నామ సం॥ భాద్రపద శు ౫ లు లగాయతి బ ౧౦ లు వరకు గోపాళపురం శేషప్ప వ్రాశిన నరస భూపాలీయం సర్వంబును పంచమాశ్వాసము.

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁత మంచిది. తప్పులున్నవి. శైథిల్యము గలదు. గ్రంథపాతములు వ్రాఁతలోనే కలవు.

సంస్కృతమున ప్రతాపరుద్రీయమను పేరఁగల యలంకార శాస్త్ర గ్రంథము ననుసరించి తెలుఁగున రచియింపఁబడిన యీ గ్రంథమున, నాయికా నాయక భేదములు, కావ్యలక్షణములు, శబ్దార్థ రసాలంకారాది లక్షణ భేదములు నిరూపింపఁబడినవి. అళియ రామరాయలతోఁ బుట్టువగులక్కమాంబకును, ఓబ నృపాలునకును జనించిన నృసింహ భూపతి యేతత్కృతిపతి. గ్రంథమెల్ల నా నృసింహ భూపతి ప్రశంసతోనే కలదు. గ్రంథకర్త మూర్తి కవి. వసుచరిత్రకారుఁడగు రామరాజ భూషణుఁడే యీతఁడని తెలియనగు చున్నది. కృతి భర్తను గూర్చి కృతికర్తను గూర్చి, విశేషములకు బాహ్యత గ్రంథ భాగముఁ జూచునది.

No. 1297. కావ్యాలంకార సంగ్రహము.

KĀVYĀLAṄKĀRASAṄGRAHAMU.

Substance, palm-leaf. Size, 16¾ × 1½ inches. Pages, 48. Lines, 5 on a page. Character, Telugu. Condition, injured. Appearance, old. Mode of writing, good not many mistakes.

Incomplete.

Same work as the above.

Author's name is Mūrtikavi.

(వి-వి.)—

అసమగ్రము. ప్రథమాశ్వాసము మాత్రము గలదు. తొలుత వసు చరిత్ర పీఠికా పద్యముల టీక యుఁగలదు. వ్రాఁత మంచిది. తప్పులంతగా లేవు. శైథిల్యము, గ్రంథపాతములు లేవు.

పూర్వము వోలె.

No. 1298. కావ్యాలంకార సంగ్రహము.

KĀVYĀLAṄKĀRASAṄGRAHAMU.

Substance, palm-leaf. Size, 14¾ × 1 inches. Pages, 134. Lines, 5 on a page. Character, Telugu. Condition, injured. Appearance, old. Mode of writing, bad and full of mistakes.

Contains the first four Āśvāsams complete and the 5th incomplete.

Author's name is : Mūrti ; also known as Rāmarājabhūṣaṇudu.

This is a copy of the work described under No. 1299 which is complete ; but in this M.S. a few pages in the end are lost.

(వి-వి.)—

ఆదినుండి నాల్గాశ్వాసములు సమగ్రముగాఁగలవు. పంచమాశ్వాస మసమగ్రము. వ్రాఁత బాగుగా లేదు. తప్పులున్నవి. శైథిల్యమించుక కలదు. గ్రంథపాతములు లేవు.

పూర్వము వో॰లె.

No. 1299. కావ్యాలంకార సంగ్రహము.
KĀVYĀLAṄKĀRASAṄGRAHAMU.

Substance, palm-leaf. Size, 18 × 1½ inches. Pages, 82. Lines, 8 on a page. Character, Telugu. Condition, injured. Appearance, old. Mode of writing, good not many mistakes.

Complete.

Author's name is Rāmarājabhūṣaṇudu.

This work is also known by the name Narasabhūpālīyamu, which is a treatise in verse on poetics in five Āsvāsams.

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁత తిన్నది. తప్పు లంతగా లేవు. శైథిల్యము హెచ్చు. గ్రంథపాతము లున్నవి.

పూర్వము వో॰లై.

No. 1300. కావ్యాలంకార సంగ్రహము.
KĀVYĀLAṄKĀRASAṄGRAHAMU.

Substance, palm-leaf. Size, 19 × 1¾ inches. Pages, 51. Lines, 9 on a page. Character, Telugu. Condition, injured. Appearance, old. Mode of writing, good.

Incomplete.

Same work as the above.

(వి-వి.)—

అసమగ్రము. ఆద్యంతములు లేవు. నడుమను బెక్కు పత్రషులు పోయినవి. వ్రాఁత చక్కనిది. తప్పు లల్పముగాఁ గలవు. శైథిల్యము గ్రంథపాతములు చాలఁ గలవు.

పూర్వము వోలె.

No. 1301. కావ్యాలంకార సంగ్రహము.

KĀVYĀLAṄKĀRASAṄGRAHAMU.

Substance, palm-leaf. Size, 18⅝ × 1⅜ inches. Pages, 32. Lines, 6 on a page. Character, Telugu. Condition, good. Appearance, new. Mode of writing, good and there are not many mistakes.

Begins on fol. 1(*a*). The other work herein is Nīlāsundarī pariṇa yamu 17*a*.

Incomplete.

This contains the 1st āsvāsa only.

(వి-వి.)—

అసమగ్రము. ప్రథమాశ్వాసము మాత్రము గలదు. వ్రాఁత తిన్ననిదే. తప్పులంతగా లేవు. శైథిల్యము గ్రంథపాతములు లేవు.

పూర్వము వోలె.

ఇందు గ్రంథాంతరము గలదు.

17(*a*) నీలాసుందరీ పరిణయము.

No. 1302. కావ్యాలంకార సంగ్రహము.

KĀVYĀLAṄKĀRASAṄGRAHAMU.

Substance, paper. Size, 9⅞ × 6½ inches. Pages, 130. Lines, 20 on a page. Character, Telugu. Condition, not injured. Appearance, not old. Mode of writing, not good, contains mistakes.

Begins on fol. 163(*a*). The other work herein is, Viṣṇumāyāvilā-samu (*b*).

Same work as the above.

(వి-వి.)—

అసమగ్రము. ఆదినుండి రసప్రకరణమునఁ గొంత బాఁకుఁగలదు. వ్రాఁత యంత మంచిది గాదు. తప్పు లున్నవి. శైథిల్యము గ్రంథ పాతములు లేవు.

పూర్వము వలె.

. ఇందీ గ్రంథాంతరము గలదు.

1(b) విష్ణుమాయా విలాసము.

No. 1303. కవిజనాశ్రయము.

KAVIJANĀŚRAYAMU.

Substance, paper. Size, 8 × 5¾ inches. Pages, 32. Lines, 24 on a page. Character, Telugu. Condition, injured. Appearance, very old. Mode of writing, fair but full of mistakes.

Complete.

Same work as that described under No. 1280 ante.

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁత యంత మంచిదిగాదు. తప్పులున్నవి. శైథిల్య గ్రంథపాతములు గలవు.

ఇది నె 1280 రున వర్ణితమైనదే.

No. 1304. కవిజనాశ్రయము.

KAVIJANĀŚRAYAMU.

Substance, paper. Size, 7⅞ × 5 inches. Pages, 5. Lines, 22 on a page. Character, Telugu. Condition, injured. Appearance, very old. Mode of writing, fair and free from mistakes.

Begins on fol. 1*a*. The other work herein is . . . Sṛṅgāra-padamulu 6 (a).

Incomplete.

Same work as the above.

(వి-వి.)—

వ్రాఁత చక్కనిది. తప్పులంతగా లేవు. శైథిల్య గ్రంథపాతము లు గలవు.

పూర్వము వో లె.

ఇందు గ్రంథాంతరము గలదు. 6a, శృంగారపదములు.

No. **1305.** కావ్యాలంకారసంగ్రహము.

KĀVYĀLAṄKĀRASAṄGRAHAMU.

Substance, palm-leaf. Size, 17 × 1¾ inches. Pages, 132. Lines, 6 **on** a page. Character, Telugu. Condition, injured. Appearance, old. Mode of writing, good but not free from mistakes.

Complete.

Same work as that described under No. 1296 ante.

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁత మంచిది. తప్పులంతగా లేవు. శైథిల్యము గలదు. గ్రంథపాతము అల్పముగాఁ గలవు.

ఇది నె 1296 రున వర్ణితమైనదే.

No. **1306.** ఛందోవిషయము.

CHANDŌVIṢAYAMU.

Substance, palm-leaf. Size, 154 × 1¼ inches. Pages, 34. Lines, 6 on a page. Character, Telugu. Condition, much injured. Appearance, old. Mode of writing, good but not free from mistakes.

Complete.

A collection of stanzas on prosody taken from such works as Sulakṣaṇasāra etc.

Date of transcription :—Saturday the 11th day of bright fortnight of the month of Māgha in the year Sarvadhāri.

Name of the scribe :—Nandivāḍa Vīraraghavuḍu.

Beginning :

క. శ్రీవనితాసమ భూతన
యావశ్యార్ద్రకుంకు మాంకితవక్షుల్

పావన చారిత్రుని నే
సేవించెదఁ జెదలువాడ శ్రీరఘురాముణ్.

గీ. ఇందు మౌళివలన నందిగాంచినఛంద
మెలమిఁజదివి రౌకరివలన నాకర
రలసనత్కుమారకలశజజీవ వృ
త్తారిశేషపింగళాద్యులోలి.

End :

క. వపయోరభేదయనియెడి
నెపమునఁబఫబభలువాకు నెఱయఁగవల్లో
నుపమింపవచ్చుఁ గృతులను
నపరిమితంబుగఁ గవీంద్రు లనుమతిచేతన్.

క. పాదప్రథమాక్షరము
త్పాదిగ వడి యనఁగఁజెల్లుఁ బ్రాసంబనఁగాఁ
బాదద్వితీయవర్ణము
పాదచతుష్కములకివియుఁ బ్రాణములయ్యెన్.

గ్రంథాంతమందిట్లు గలదు :

"సర్వధారినామ సం॥ మాఘశు ౧౧ శనివారం వరకు నందివాడ వీరరాఘవుడు ఛందం సంపూర్ణంగా వ్రాశెను."

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁత మంచిది. తప్పులున్నవి. శైథిల్యము గ్రంథపాతములు లేవు.

సులక్షణ సారము మొదలయిన ఛందో గ్రంథములలోని లక్షణ లక్ష్య పద్యములు గొన్ని యెవరో తమకుఁ గావలసినంతమట్టుకు సంకలనముచేసి వ్రాసికొన్నారు. ఇదియానుపూర్విగల యొక గ్రంథము గాదు.

No. **1307**. ఛందోవిషయము.

CHANDŌVIṢAYAMU.

Substance, palm-leaf. Size, $16\frac{5}{8} \times 1\frac{5}{8}$ inches. Pages, 34. Lines, 8 on a page. Character, Telugu. Condition, slightly injured. Appearance, old. Mode of writing, bad.

Incomplete.

A collection of stanzas on prosody take... bearing on Gaṇa Yati and Prāsa. The illu... రామున్. various other works.

Beginning :

క. శ్రీకాంతాలి ప్రియవాక్
శ్రీకాంత జగత్త్రియైక సేవితనుతవి
ద్యాకాంత దివ్యకావ్య స
దేకాంతనితాంతకాంతి నీవుతమాకున్.

క. సుకవిజనాశ్రయ మనఁగాఁ
బ్రకటితమగు ఛంద మంధ్రభాష నొనర్చెన్
సకలకవి సమ్మతమ్ముగ
నకలంకుఁడు భీమకవిరయమ్మున జగతిన్.

గీ. వారికరుణఁ జెలువుమీఱ సంధులుగొన్ని
కొన్నియుక్తు లొనరఁ గూర్చి యేను
బాలబోధకొఱకు నై లిఖించెదఁ గృపఁ
జూచి ప్రోవరయ్య సుకవులార.

End :

సీ. తనరుసమప్రాస మొనర సత్కవులెన్నఁ
బిన్న శౌరికి రాముఁడన్న యనఁగ
ప్రాదియసం జెల్లు భావజుఁ గన్నయ్య
ప్రాణికోటులఁ బ్రోవఁ బూనెననఁగ
తగవికల్ప ప్రాసమగు నుపేంద్రుఁడు మాంస
భుజ్నికరాటవి కగ్నియనఁగ
నిదియుసంధిగతాఖ్యముదనర్చునితఁడు. నా
ట పదాఱులిచ్చు సత్కవులకనఁగ
దేల్చియాలయు బలిర . . . మిల్లు
చాలు లోవజ్రాంగి జోళులనఁగ
ఆరూడిఁదగు రేఫతోరుకారప్రాస
మాబుషి నలరించె శౌరియనఁగ
బిందువునాగ సంధిందనర్చుని వెంత
స్ఫుటమయ్య చింబయ్యనంగ

పావన చారిత్రుని డం జెలంగుమురారి
సేవించెదఁ గానవా శోభనాంగియనఁగ
గీ. ఇందు ... స్వమైత్రి నాఁదులకించునలకాంచ
మె ... నాంబరుండొసగు వరంబులనఁగ
లోకరక్షకుఁడుజ్జ్వలాకృతి యసురారి
యాకృపాజలధికి మ్రొక్కు మనఁగ
వాసవాదులకిచ్చు భూషణంబులు రమా
ధీశుఁ డావైకుఁఠ వాసుఁడనఁగ
ఈ త్రికార ప్రాసమీ తెలుంగమరునా
రక్తాబ్జ . . వక్త్రమనఁగ
తోఁచిననరసున్న లీచందమునఁ జెల్లు
మేటియన్నింట నీబోఁటియనఁగ
నిండారనుభయాఖ్యలంద్రు నీగతిపుట్ట
చం . .

(వి-వి.)—

అసమగ్రము. వ్రాఁత మంచిదిగాదు. తప్పులు చాలఁగలవు. గ్రంథపాతములు కొలఁదిగా గఁలవు.

కవి జ... శ్రయాదిచ్ఛందో గ్రంథములనుండి సంగ్రహింపఁబడిన గణయతి ప్రాసలక్షణ పద్యములును, పెక్కు గ్రంథములలోనివి లక్ష్య ద్యములును (అవియుఁ బ్రాచీనులుద్ధరించినవే) గలవు.

No. 1308. ఛందోవిషయము.

CHANDŌVIṢAYAMU.

Substance, palm leaf. Size, 13¼ × 1⅜ inches. Pages, 44. Lines, 5 on a page. Character, Telugu. Condition, slightly injured. Appearance, old. Mode of writing, good.

Incomplete.

A work on prosody, similar to the above.

The scribe has written " Marrichandamu " on the title page.

Beginning:

క. శ్రీ తనయా సముభూతన
యావత్సో జార్ద్రకుంకుమాంకితవక్షుః

బావన చారిత్రుని నే
సేవించెదఁ జదలువాడ శ్రీ రఘురామున్.

క. గురువులు మూఁడిటమగణము
పరగంగా నాదిగురువు భగణంబయ్యెన్
సరి మధ్యగురువు జగణము
విరచితముగ నంత్యగురువు వినుసగణమగున్.

End:

మ. క్షితిబీజంబులు సంపదల్గాదటఁ బోషించుం బయోబీజముల్
సతతంబుం బ్రమదం బొనర్చు శిఖిబీజంబుల్ మృతిం జేయు మా
బీజంబులు శోకవార్ధిఁబడ
ఁ త్యంత దరిద్రుఁ జేయుఁ బిదపన్ బద్యాదులందుండినన్.

(వి-వి.)—

అసమగ్రము. వ్రాఁత మంచిదిగాదు. తప్పులున్నవి. శైథిల్యము లేదు. గ్రంథపాతములు లేవు.

ఇందు గణ నిర్ణయము, తదధిదేవతలు, యతిప్రాస భేదములు మొదలగు నాంధ్ర కవితాలక్షణములు గొన్ని వివరింపఁబడినవి. ఇందలి పద్యము లనేక గ్రంథములలోనివి. వ్రాయసగాఁడు దీని ముఖ పత్రమున "మట్టి ఛందము" అని పేరొన్నాఁడు.

13-9-6

No. 1609. ఛందోవిషయము.

CHANDŌVIṢAYAMU.

Substance, palm leaf. Size, $16\frac{1}{2} \times 1\frac{3}{8}$ inches. Pages, 6. Lines, 7 on a page. Character, Telugu. Condition, slightly injured. Appearance, old. Mode of writing, good but not free from mistakes

Begins on fol. 7(*a*). The other work herein is :-Kālahasti linga Śatakamu 1a.

Incomplete.

This is only a collection of stanzas taken from various works on prosody.

Beginning:

క. గురువులు మూఁడిట మగణము
పరగంగా నాదిగురువు భగణంబయ్యెన్

ధరమధ్య గురువు జగణము
సరినెన్నఁగ నంత్య గురువు సగణంబయ్యెన్

End:

సీ. గగభజసనలముల్ క్రమ రహితంబుగ
నాల్గు పాదంబుల ననువుపఱిచి
నిలుపుచో సరి పాదముల కేనుగణములు
చేసి పాదములకు భాసురముగ
మూఁడు గణంబులింపుగనుంచి యందుల
జగణంబు బేసింటాస్థలమునందు
నిలుపక యాఱింట నెలమిని జగణమే
నియు నిల్పి రెండవదియును నాల

వదియునైన యంఘ్రులందు నాలవదియు
నైన గణము మొదటి యక్షరమున
యతియు నిల్పి రేని యది కందపద్యమై
చెలఁగున మృతలూరి శ్రీ ముకుంద !

(వి-వి.)—

అసమగ్రము. వ్రాఁత బాగుగా నున్నది. తప్పులున్నవి. శైథిల్యము లేదు. గ్రంథపాతములు లేవు.

ఏ వేవో ఛందో గ్రంథములనుండి యెత్తి వ్రాయఁబడిన పద్యములు గొన్ని గలవు.

ఇందీ యితర గ్రంథము గలదు.

1(*a*) కాళహస్తి లింగశతకము.

No. **1310.** ఛందోవిషయము.

CHANDÓVIṢAYAMU.

Substance, palm leaf. Size, 9 × 1½ inches. Pages, 15. Lines, 6 on a page. Character, Telugu. Condition, good. Appearance, old. Mode of writing, not good.

Incomplete.

Similar to the above.

(వి-వి.)—

అసమగ్రము. వ్రాంత మంచిదిగాదు. తప్పులున్నవి. శైథిల్యము లేదు. గ్రంథపాతములు లేవు.

తెలుఁగు ఛందస్సునకు సంబంధించిన విషయములు గొన్ని, గణలక్షణములు, కందాది పద్య లక్షణములు గలవు. ఈ పద్యములు ఒకరు కట్టివి గావు. ఆనుపూర్వి గలవి గావు.

No. **1311**. ధూర్తకవి ప్రయోగము.

DHURTAKAVI PRAYŌGAMU.

Substance, pa[illegible]. Size, $12\frac{3}{8} \times 8\frac{1}{2}$ inches. Pages, 3. Lines, 30 on a page. Charact[illegible] Condition, injured. Appearance, old. Mode of writi[illegible] from mistakes.

Complete.

It is described in this work how by using a 'Viśāmākṣara' in composing poems, poets can cause the destruction of their enemies.

Beginning :

సీ. శ్రీవీరభద్రునిఁ జిన్మయాకారుని
  దక్షసంహారునిఁ దలఁచిమదిని
గణనాథు దుర్గను గజరాజవరదుని
  మదనారి నలువను మదిఁదలంచి

* * * *

గురుపాదపద్మముల్ కోరి నెమ్మదిమ్రొక్కి
  వాసిగారచియింతు సీసమాల
బహుదుస్తరంబైన బాధఁబెట్టిన శత్రుఁ
  బరిమార్పఁదలఁచిన ప్రౌఢకవులు

End :

శ్రీతాళపత్రిక శిరమును ఖండించి
  కరమునదుత్తర కలముఁబట్టి
విషమార్ణ రచియించి వెలయంగఁ గన్నిట
  వానున్నవైపుగా వ్రాసినట్టి
యాపత్రికయుఁ దెచ్చి యనలంబులోవైచి
  దరికొల్పనదియును దగ్ధమైన

యాభ స్మ చయమును సమగంగఁదనమేన
నలఁదుక స్నానంబు సలుపవలయు
ఆరాత్రి కవివరుం డరినాశనము గోరి
శివు మందిరంబునఁ జేరినిలువ
పిదప నైదవదినమునఁ బెంపుమీఱ
సుకవిబుధవర్గములకును జోద్యమంద
అజుఁడు పూనిన హరిహరు లడ్డమైన
మిడుత కైవడి శత్రుండు మడియుఁగాక.

గ్రంథాంతరే.

సీ. తొలుతశత్రుగ్రహం బలవడఁగాఁ గూర్చి
కడుదుష్ట గణములఁగల ...
... బు నాలవదియు
... ఏదటి యక్షరమున
గీ. గగనపూర్ణంబుఁజా ... దే ...
కడఁగి యొడ్డుచుఁబద్యంబుఁగాలనైప
అజుఁడుపూనిన హరిహరులడ్డమైన
మిడుత కైవడి శత్రుండు మడియుఁగాక.

గీ. గ్రహములక్షి గణముగరి యకరమపిం జె
పద్య మెసగఁగోల సోద్యమైన
జిహ్వవిల్లు నలుక్షసింజిని లక్ష్యంబు
ధూర్తజను ... స్సుకవివార్తజోడు.

క. అరివరుల నణఁచి పిదపను
హరిహరపూజలను ద్విజులయారాధనముల్
ధరఁజేయు సుకవివరులకు
సురుచిరముగవారి కృపను శుభములు సేరున్

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁత మంచిది. తప్పులు లేవు. శైథిల్యము కలదు. గ్రంథపాతములు లేవు.

కవులు విషమాక్షర ప్రయోగముతో కవితఁజెప్పి శత్రు వినాశనము చేయుటకు విధానమిందు చెప్పఁబడినది. కర్తపేరు తెలియరాదు.

No. 1312. యతినిరూపణ సీసమాలిక.

YATINIRŪPAṆA SĪSAMĀLIKA.

Substance, palm-leaf. Size, 16¼ × 1½ inches. Pages, 3. Lines, 4 on a page. Character, Telugu. Condition, very much injured. Appearance, old. Mode of writing, not good and not free from mistakes.

Begins on fol 9 (a): The other works herein are Miscellaneous poems on Kōṭi Raghunātharāya 1 (a).

Complete.

A work in Sisa metre describing the different varieties of Yati.

Beginning :

సీ. అబ్జినీపతి భాసుర-రాన్వయాంబుధిసోమ
యతిగూఢ తమనుదా సోహమంటి
ఇలను కాకుత్స్థ నీవే దాతయనివింటి
కరుణించుభక్తవర్గ ప్రసన్న
అతిశయాప్తు తో సణాధ్యా నిన్నుఁగొలిచెద
నని [illegible]బుసఁగు లోకైకనాథ।

End :

... జనరనస్మిత యుష్మదుభయపాదమ్ముఁ
బ్రాసఖండిత రావణాసురేంద్ర
ఋషిరామనృపదోః క్తి పృథివిఁబలరి-నిమేటి
వచనసంభావన మనఁగఁగోనుము?
వలయగిరి వృతమహితభూవలయన్నృపతి
నికరమణిగణ విలసితమా[illegible]టు పటల
చటులరుచిచయ చకచకచ్చకితచరణ
సరసిజోద్దామ రవివంశ సార్వభౌమ!

(వి-వి.)—

సం[illegible]గ్రము వ్రాఁత తిన్ననిదిగాదు. తప్పులు హెచ్చు. శైథిల్యము గ్రంథపాతములు గలవు.

ఇది సులక్షణసారములోని దేమో! లేక మతేదేని ఛందో గ్రంథము లోనిదో; యతిభేదములఁ దెలుపు సీసమాల.

ఇందీ యితర గ్రంథముగలదు.

1a. కోటి రఘునాథరాయలమీఁది పద్యములు.

No. **1313**. రగడ లక్షణము.

RAGAḌA LAKṢAṆAMU.

Substance, paper. Size, 11¾ × 7⅛ inches. Pages, 42. Lines, 22 on a page. Character, Telugu and English. Condition, much injured and worm-eaten. Appearance, very old. Mode of writing, not good.

Begins on fol. 205 (a). The other works herein are:— Gurubālaprabōdhika 1(a). Āndhranāmasaṅgrahamu 141 (b). Āndhranāmasēṣamu 187 (b). Dēsiyapadanighaṇṭuvu 226 (b). Dēsiyapadanighaṇṭuvu 238 (a). Vaiśyaṣōḍasākarmavidhi 251 (a). Vaiśyapurāṇamu 31 (b).

Incomplete.

A work in Telugu and English giving the definitions and illustrations for the different varieties of Ragaḍa.

Beginning:

ఇది ద్విరదగతిరగడ. ఇందులకు లక్షణము-
కరమొప్పు పంచలఘుగణ చతుష్టయము చేఁ
విరమంబు రెంటిపై ద్విరదగతి పేరు చేఁ.

*　　　*　　　*　　　*

అదిగో చూచితె కృష్ణ యరవిందకోశంబు
సుదతి యానాను వక్త్రాజప్రకాశంబు
అవులేరయదకంటె యలరారె విరిఁగల్వ
లవి యెనీకన్నులకు ననుఁగుఁజుట్టలు చెల్వ

End:

కంఠమాలికలు జిగిగల్గు చే కడియములు
నందంబుటుత్తరిగ లలరు చిఱుగజ్జియలు
కుందనపుఁ జెకఱడము గుఱుఱమాణిఘంటికలు
సతతమొకఱ బెడంగెసగు సందిబొందియలు
మితిలేని వెలలిడిన మేఖలాలందియలు
చకచకల్ గల జాతిసకలమణినికరములు.

ఇది ద్విరదగతిరగడ.

శ్రీచంద్రహాస విలాసం। పూ॥ భా॥ ౪౧౪

(వి.వి.)—

అసమగ్రము. వ్రాఁత యంత మంచిదిగాదు. తప్పులు లేవు. శైథిల్యము గ్రంథపాతములు గలవు.

రగడ భేదములు లక్షణ లక్ష్యములతో ఆంధ్రాంగ్ల భాషలలో వివరింపఁబడినవి. సి.పి. బ్రౌనుదొరగారే దీనినిట్లు సేకరము చేయించి యుండవచ్చును. ఇంగ్లీషు వ్రాంత వారిచేత వ్రాసినదే.

ఇందీ యితర గ్రంథములున్నవి :—

1(a). గురుబాల ప్రబోధిక, 141 (b) ఆంధ్రనామ సంగ్రహము, 187 (b) ఆంధ్రనామ శేషము, 226 (b) దేశీయపద నిఘంటువు, 238 (a) డిటో, 251 (a) వైశ్యషోడశ కర్మ విధి, 310 (b) వైశ్య పురాణము.

No. 1314. లక్షణగ్రంథము.

LAKṢAṆAGRANTHAMU.

Substance, palm-leaf. Size, 16 × $1\frac{1}{8}$ inches. Pages, 27. Lines, 5 on a page. Character, Telugu. Condition, slightly injured. Appearance, old. Mode of writing, fair but contains mistakes.

Incomplete.

A collection from various works on prosody, of stanzas, bearing on the different modes of poetic composition. The illustrations are taken from Vijayavilāsamu and other earlier works.

Beginning:

క. స్వరవర్గాఖండప్రా
ద్యురుబిందుప్లుతము లప్రయుక్తాక్షరముల్
పరువడి నెకరటి పోలిక
సరసలనంబదియువళ్లుసను నిద్ధాత్రిఁ.

వ. అందు స్వరవళ్లన్నవి.

క. అ ఆ ఐ ఔ లకుమతి
ఇ ఈ లు ఋ కార సహిత మె ఏలకు నౌ
ఉ ఊ ల్దమలో నొడఁబడి
ఒ ఔలకు వళ్లు చెల్లునున్నతచరితా.

End:

గీ. అలశకంధ్వాదియతులకు నచ్చు హల్లు
యతులొనర్తురు సుకవి వేదండరచిత
నిఖిలకృతులనుజూచి మనీషివినుత
భంజితాసురసముదాయ ఆంజనేయ

మంగళమహాశ్రీ.

క. ప్రాసంబగు రెండవయది
వాసనగల మొదటిప్రాలువడియన వెలయున్
ప్రాసంబులన్ని పదముల
భాసురమగు వల్లుపాద పాదంబునకున్.

* * * *

బీజాక్షర చక్రము.

గీ. గగనబీజంబు పేదఱికంబునగపు
వాయుబీజంబు కృతిఁజేయువహ్నిబీజ
మంబుబీజంబు సంతోషమవనిబీజ
మఖిలసంపత్కరంబు పద్యాదియందు.

(వి-వి.)—

అసమగ్రము. ఆద్యంతములు లేవు. వ్రాఁత తిన్ననిదే. తప్పులున్నవి. శైథిల్యమించుక గలదు. గ్రంథపాతములు లేవు.

కవితా లక్షణపద్యములు కవిజనాశ్రయము, సర్వలక్షణ సార సంగ్రహము, సులక్షణ సారము, మొదలగు పుస్తకములనుండి యుద్ధరింపఁబడినవి యుందుఁగలవు. ఇది యొక యానుపూర్విగల గ్రంథముగాదు. విజయ విలాసమువఱకుగల ప్రాచీన ప్రబంధములపద్యము లిందు లక్ష్యములుగా గలవు.

No. 1315. లక్షణ విలాసము.

LAKṢAṆAVILĀSAMU.

Substance, paper. Size, 13 × 9 inches. Pages, 32. Lines, 32 on a page. Character, Telugu. Condition, slightly injured. Appearance, very old. Mode of writing, not good.

Begins on fol. 23 (*a*). The other works herein are Appakāvīyamu, 1 (*a*). Ānandarangachandamu 64 (*a*).

Incomplete.

Similar to the pervious work. This collection of stanzas is made by Penumarti Venkatrāyuḍu from various works on grammar and prosody.

Beginning :

ఉ. శ్రీయుతమూర్తి ఛందములు సెప్పి రనేకులనేకదార్గ స్వే
చ్ఛాయతబుద్ధి నందిరువధార్ యతు లిర్వదిప్రాసభేదముల్

పాయక తేర్చి లక్షణవిలాస మొనర్చితి నేను రంగధా
మూయిదెచిత్తగింపు పెనుమర్తివరేణ్యుఁడ వేంకటార్యుఁడా.

* * * *

క. విద్యలలోపల నుత్తమ
విద్య కవిత్వంబు మఱికవిత్వము ఛందో
వేద్యముగావునఁజెప్పెద
హృద్యంబుగఁ గవితచందమేర్పడఁగృష్ణా!

End:

క. పదునాలుగు మత్తేభకు
పదియుత్పలమాలకగును పదియూఁ మూడుఁ
విదితంబుగ శార్దూలకు
పదునొకట్టి చంపకకును పంకజనాభా!

వృత్తాలు తెలిశేటందుకు.

క. మ...ము శార్దూలమునకు
సగణము మత్తేభకరయఁ జంపకమునకుఁ
నగణంబుత్పలమాలకు
భగణము చెప్పుదురు వృత్తపద్యములాదిఁ.

రేఫశ్లిష్టప్రాసానకులక్ష్యం మాసలపర్వణి.

క. కాచికొనివచ్చితగనా
నేర్చిన యట్లచటఁదెచ్చి నిల్పితిముని నా
థా చేటును భంగంబును
వైచిత్తము శోకమునకు నగ్గంబయ్యెఁ.

(వి-వి.)—

అసమగ్రము. వ్రాఁత మంచిదిగాదు. తప్పులున్నవి. శైథిల్యము గ్రంథపాతములు అమితముగాఁ గలవు

ప్రాచీనచ్ఛందో వ్యాకరణ గ్రంథములఁ బెక్కింటిఁజూచి సంధానించిన యీ గ్రంథమున నంతగా విశేష విషయములు లేవు. పద్యలక్షణములు యతి ప్రాసల విషయములు నిందుఁగలవు. లక్ష్యములుగాఁ గొన్ని ప్రాచీన గ్రంథములలోని పద్యము లిందుదాహృతము

లయ్యెను. ఆ గ్రంథము లిప్పుడు గానరావు. అవి యివి: —విజయ సేనము, నీతిభూషణము, ఆదిపురాణము, మత్రికంటివారి ప్రయోగము, కవికంఠాభరణము, ఆదినారాయణ విలాసము—ఈ గ్రంథమును పెనుమర్తి వేంకటార్యుఁడు సంధానించెను.

ఇందీ యితర గ్రంథములు గలవు.

1a అప్పకవీయము, 64a ఆనందరంగచ్ఛందము.

No. 131. లక్షణ విషయము.

LAKṢAṆA VIṢAYAMU.

Substance, palm-leaf. Size, 13 × 1¼ inches. Pages, 112. Lines, 5 on a page. Character, Telugu. Condition, injured. Appearance, old Mode of writing, not bad and not free from mistakes.

Begins on fol. 14 (*a*). Fols. 1 to 13 contain a small portion of Narasabhūpālīyamu.

Incomplete.

Similar to the above.

Beginning :

మగణానికి.

సీ. వసుధ దైవము బుధవారము త్రిగురువు
లగును శ్రీసాంబా యనఁగ మగణము
సంపంగి పూలపచ్చని చేలనాచాయ
నమరు వృశ్చికరాశియసురగణము
శూద్రజాతిరసంబు రౌద్రంబుఖడ్గరి
కరిగు జ్యేష్ఠమృగయోనిమగధదేశి
ప్రణవరూపంబు భూషణము పచ్చయుకశ్య
పాన్వయమును శుభంబలఁదగంధ
మతఁడు పురుషుండు తామసమగు గుణంబు
శంభుచంద్రార్కవహ్నిలోచన జననము
గణములకుఁ దాతకృతికర్త గ్రహముబుధుఁడు
విదితగుణకోశ ! శ్రీశ శ్రీ వేంకటేశ !

ఛత్రబంధము.

గీ. కామ వెంట గుబ్బకడ కేఁగి యప్రద
క్షీణము గొడుగులోనఁ జేసి మగలి
తాను డిగ్గివచ్చుదండ మూలమునకు
ఛత్రమునఁ దనర్చుఁ జిత్రకవిత.

క. సారసనవ పాలక సద
న్నారారావ్యాస నామనావనుత స
త్యారూఢానూనాస
వ్యారారానాద సకల పావన సరసా!



* * * *

ద్వినాగబంధము.

సీ. చాకపుటింగ్లడ చౌకంబుగా నా లు
గిడి బాహ్యకోణముల్ ముడిదనర్చి
లో వెలి మూలలులోని మూలలు వెలు
పటి మూలలకును దాఁబరపు గాఁగ

మెలివడఁగలపి పై మలక పైఁబడగలు
క్రిందిటి మలకలు క్రింద పుచ్చు
యుగ్రంబు పెనవేసియొగి నిరుప్రక్కల
మలకలపై యర్ధ మండలములు
గలపి పడగ క్రింది మలక క్రిందాదిమై
గ్రంథి నొకటి కొకటి సంధిముడిని
రెండు మండలముల రెండు వ్రాల్ కొన నొండ
వలయు మఱి ద్వినాగ బంధమునకు.

(వి-వి.)—

అసమగ్రము. వ్రాఁత యొక మాదిరిగా నున్నది. తప్పు లంతగా లేవు. శైథిల్యము, గ్రంథపాతములు గలవు.

అనేకచ్ఛందోలంకార వ్యాకరణ కావ్య లక్షణ గ్రంథములలోని విషయముల కూడిక యీ గ్రంథము. "విదిత గుణ కోశ! శ్రీశ! శ్రీ వేంకటేశ" అని మకుటముతో బెక్కు పద్యము లున్నవి. నాయికానాయక భేద లక్షణ లక్ష్య పద్యములు గర్భ బంధ చిత్ర కవిత్వ లక్షణ పద్యములు మొదలయినవి యేయే గ్రంథములలోనివో యెఱుఁగరాక కొన్ని గలవు. "లక్షణ రాజీయ" మని ముఖ పత్రమునఁ బేరుగలదు గాని గ్రంథమునఁ గానరాదు.

No. **1317**. లక్షణసార సంగ్రహము.

LAKṢAṆASĀRASAṄGRAHAMU.

Substance, paper. Size, $11\frac{7}{8} \times 8\frac{1}{8}$ inches. Pages, **52**. Lines, 22 on a page. Character, Telugu. Condition, fair. Appearance, old. Mode of writing, fair but not free from mistakes.

Begins on fol. 76*a*. The other works here in are—Ānandaraṅga cchandassu 1*a*. Kāvyālaṅkāracūḍāmaṇi 108. Āndhranāmasaṅgrahamu 190*b*. Āndhranāmasēṣamu 243*b*. Tāḷalakṣaṇasaṅgrahamu 278*b*. Mṛdaṅgalakṣaṇamu 285*a*. Vāstuśāstramu 297*a*. Viśvabrahmapurāṇamu 337.

Incomplete.

A work on poetics by Kūcimanci Timmakavi.

Date of composition Śaka year 1662 corresponding to 1740 A.D.

Beignning :

క. శ్రీ మద్ధరణీ ధరక
న్యామానస పద్మ భృంగనయగుణ సంగా
సామజదనుజ విభంగా
కోమలభసితా వృతాంగ కుక్కుట లింగా.

వ. అవధరింపు మింక రేఫఱకార ప్రకరణం బెఱింగించెదనందు రేఫంబు లెవ్వి యనిన

క. అరి యప్పన మరి శింజిని
యరదంబరవాయి యరిదియరగన్ననఁగా
నరయుట యరణంబనఁబరి
కరుగుట యరిగె యను రేఫ లహిపతివలయా!

End :

తే. శాలివాహన శకవర్ష సంఖ్య కరర
సాంగ శశిసంజ్ఞనలరు రౌద్ర్యబ్దమునను
భాద్రపద శుక్ల పంచమివఱకుఁ బూర్ణ
మయ్యె నీకృతి నీ పేర నగసుతేశ!

* * * *

చ. రతిపతి దర్పభంగ మునిరాజమనస్సర సీజ భృంగ. సం
తత కరుణాంతరంగ నిజదాస జనావనచంగ పద్మినీ
హిత సిత రుగ్రథాంగ నిలయీ కృత పర్వత శృంగ విస్ఫుర
త్కుటతల శతాంగ పీఠపురకుక్కుట లింగ భుజంగమాంగదా!

Colophon :

గద్య. ఇది శ్రీ మత్కుక్కుటేశ్వర కరుణా కటాక్ష నిరీక్షణ సంలబ్ధ సరసకవితా సామ్రాజ్య ధురంధర ఘనయశోబంధుర కౌండిన్య సగోత్ర పవిత్ర కూచిమంచి గంగనామాత్యపుత్ర సకలసంస్కృతాంధ్ర లక్షణ కళాకౌశలాభిరామ తిమ్మకవి సార్వభౌమ ప్రణీతంబైన లక్షణ సార సంగ్రహంబను కృతియందు రేఫ ఱకార ప్రకరణంబన్నది సర్వంబును తృతీయాశ్వాసము.

(వి-వి.)—

అసమగ్రము. రేఫఱకార వివేచనముగల తృతీయాశ్వాసము మాత్ర మిందుఁ గలదు వ్రాఁత బాగుగానున్నదిగాని తప్పు లున్నవి. శైథిల్యము, గ్రంథపాతములు లేవు.

సుప్రసిద్ధుఁడయిన కూచిమంచి తిమ్మకవి సార్వభౌమునిచే రచితమైన లక్షణ గ్రంథమిది. పిఠాపురవు కుక్కుటేశ్వరస్వామికిది సమర్పితము. కర రసాంగ శశి సంఖ్య 1662 గల శకవత్సరమునకు సరియగు క్రీ. 1740 రౌద్రి సంవత్సర భాద్రపద శుద్ధ పంచమినాటికిది రచితమయ్యెను.

ఇందీ యితర గ్రంథములు గలవు.

1(*a*) ఆనందరంగచ్ఛందస్సు, 108(*a*) కావ్యాలంకార చూడామణి, 190(*b*) ఆంధ్రభాషా భూషణము, 196(*b*) ఆంధ్రనామ సంగ్రహము, 243(*b*) ఆంధ్రనామ శేషము, 257(*a*) అభినయదర్పణము, 278(*b*) తాళలక్షణ సంగ్రహము, 285(*a*) మృదంగలక్షణము, 297(*a*) వాస్తుశాస్త్రము, 333(*a*) విశ్వబ్రహ్మ పురాణము.

11-13-31

No. **1318**. లక్షణసార సంగ్రహము.

LAKSAṆASĀRASAṄGRAHAMU.

Substance, palm-leaf. Size, 16⅞ × 1¼ inches. Pages, 39. Lines, 7 and 8 on a page. Character, Telugu. Condition, injured. Appearance, old. Mode of writing, good but contains mistakes.

Incomplete.

Same work as the above.

(వి-వి.)—

అసమగ్రము. వ్రాఁత మంచిదే కాని తప్పు లున్నవి. శైథిల్యము గలదు. గ్రంథపాతములు లేవు. ఇందు రేఫఱకార భేద నిర్ణయముగల తృతీయాశ్వాసము మాత్రము గలదు.

పూర్వమువోలె.

నె 1317 రున వర్ణిత ప్రతి కిది మాతృక.

No. **1319**. వీరభూపాలీయము.

VĪRABHŪPĀLĪYAMU.

Substance, paper. Size, 8¾ × 5¾ inches. Pages, 38. Lines, 28 on a page. Character, Telugu. Condition, good. Appearance, very old. Mode of writing, good.

Incomplete.

A work similar to Appakavīyamu which is a Telugu elucidation of Āndhraśabdacintamaṇi.

The work has been dedicated to Kaḷale Vīrarāju, the king of Mysore who is also the author of Bhārata in Telugu prose.

Beginning :

క. శ్రీరామ చరణ సేవక
కారుణ్యపయోధి యాదిగర్భేశ్వర దు
ర్వార విరోధి విభేదన
ధీరాగ్రణి వీరరాజ ! దినకర తేజా !

గీ. అవధరింపుము దేవా మహానుభావుఁ
డైన శబ్దానుశాసనుండవనిఁ గలియు
గాది రాజరాజ నరేంద్రుననుమతి నుడి
వినతదాంధ్రోక్తి కౌముది తెనుఁగొనర్తు.

యతినిరూపణము.

శబ్దానుశాసనమూల సూత్రము.
వళిరాద్యమనంత రాక్షరం ప్రాసః.

గీ. పాదపాదంబు మొదలిటి వర్ణములవె
యతులగునవియె యా యాదియంఘ్రులందు
జెప్పఁబడినట్లి తావులఁ జేర్పవలయు
వినుతకవితాబ్జ దినరాజ వీరరాజ !

End :

చ. రణమున నుగ్రసాయకపరంపర భానుకులం బరామ ల
క్ష్మణము జగం బవానరముగా విలునేర్పును మద్భుజా విజృం
భణమును జూపి తండ్రిమదిఁబట్టినభీతిఁ దొలంగఁబెట్టి శూ
ర్పణఖకు నిట్లువాటిలినబన్నము నీగుదు నేఁడవశ్యమున్.

ఉద్యోగపర్వమునందు.

ఉ. ద్రోణుఁడు భీష్ముఁడుం గృపుఁడు ద్రోణసుతుండును గర్ణశల్యులున్
ప్రాణములాసుయోధనునిపాలివయంద్రు నిజానుజన్మ ల

క్షీణపరాక్రముల్ సుతులజేయులు బాహ్లికసోమదత్తులా
స్థాణునకైననోడరు వశంబెటు . . . . .

కాళహస్తి మాహాత్మ్యము.

మ. ప్రణుతుల్ సేయుచుఁ గాంచెఁగుంభజుఁడు లోపాముద్రఁతోఁగూడిద

క్షీణకైలాసము నంబికావహరకృత శ్రీపాదుకాభ్యాసముఁ
మణిమంత్రౌషధవాసముఁ భవమహామాయావిపర్యాసముఁ
గణనాతీతనటీవిలాసము సమగ్రశ్రీసముల్లాసముఁ.

(వి-వి.)—

ఈ సమగ్రము. వ్రాఁత మంచిది. తప్పు లున్నవి. శైథిల్యము గలదు. గ్రంథపాతములు లేవు.

ఆంధ్రశబ్ద చింతామణికిఁ దెలుఁగుగా నప్పకవీయమువలె నీలక్షణ గ్రంథము రచితమయ్యెను. ఇది కళులె వీరరాజుపేర నంకితము. అతఁడు పూర్వము మైసూరి ప్రభువుగా నుండినవాఁడు. ఈ వీరరాజు "ఆంధ్రవచన భారత" మునురచియించినాఁడు.

No. 1380. సరసాంధ్ర వృత్తరత్నాకరము.

SARASĀNDHRAVṚTTARATNĀKARAMU.

Substance, paper. Size, 12 × 9½ inches. Pages, 86. Lines, 21 on a page. Character, Telugu. Condition, good. Appearance, new. Mode of writing, not good and not free from mistakes.

Begins on fol. 1*a*. The other work herein is.—Āndhrabhāṣā-bhūssṇamu 86 (*b*) .

Incomplete.

In the five chapters contained herein, the different varieties of Vṛtta, Yati and Prāsa are illustrated

The author is Vellatūri Lingana, son of Venganāmatya. He was a devotee of Nṛsimhaswami worshipped at Mālyādri (Mālekonda) in Kandukūr taluk, Nellore district.

Beginning:

తే. ఛందములయందుఁగల వృత్తసంచయంబు
లందుఁగొన్నియు వృత్తంబు లాంధ్రభాషఁ

బద్యములఁ జేతు లక్షణ పద్ధతిగను
గృతికిఁబతివీవె శ్రీమాల్యగిరి నృసింహ.

తే. వృత్తములఁ గల్గుగణములు . . .
పద్యములనిల్పి గవియింతుఁ బ్రౌఢకవులు
లక్షణంబన లక్షణ లక్ష్యములకు
చందమగునట్లు మాల్యాద్రిమందిరేశ.

తే. పరగ సమ వృత్తములు నాల్గు పాదములను
అక్షరంబాదియెకక అక్షరంబు
నతిశయిల్లుచు సగణములగుచుబలుచు
నిరువదారగు చందాలనిందిరేశ.

వ. చందంబులవి యెయ్యవియంటేని ; ఉక్త, అత్యుక్త, మధ్య, ప్రతిష్ఠ, సుప్రతిష్ఠ, గాయత్రి, ఉష్ణిక్, అనుష్టుప్, బృహతి, పంక్తి, త్రిష్టుప్, జగతి, అతిజగతి, శక్వరి, అతిశక్వరి, అష్టి, అత్యష్టి, ధృతి, అతిధృతి, కృతి, ప్రకృతి, ఆకృతి, వికృతి, సంకృతి, అభికృతి, ఉత్కృతి, అగు నీచందంబులకు నుత్పత్తి స్థానంబులై శుభాకారంబులై రత్నంబుల కాధారంబైన విశ్వంభరయుంబోలె నొప్పుచున్న చందంబు లిరువదాఱు వేలువేలు రచియించెదనందు నుక్తాచ్ఛందంబునం దొకక్షరంబు పాదంబుగా రెండు వృత్తంబులు పుట్టెనందు శ్రీయను వృత్తము.

శ్రీ। శుభా। గో। ల్తుభా॥

అత్యుక్తచ్ఛందంబునందు రెండక్షరంబులు పాదంబులుగా నాలుగు వృత్తంబులు పుట్టెనందు శ్రీ పెంపను వృత్తము.

శ్రీప। ద్మాప్తుం। డైపెం। పొందుభా॥

చందంబులు రెండు ; ఇటనుండి లక్షణలక్ష్యంబులు విశదంబుగా వివరించెదఁ జిత్తగింపుము.

తే. అర్ధగీతుల నెఱిగీతులందుఁగంద
పద్యములనిల్పి గణములు బాగుగాను
రత్నములుగూర్పు నైపడి రమ్యముగను
రచనచేసెద రుక్మిణీ రమణకృష్ణ.

Er Li
maya
purān
river
Cikk

పదలక్షణము.

స్వరలఘువులైదుగల త్రిగణరవిగణము
సరసగణయుగముపై జతయతిక్రమము

వరపదాంతమునందువలెఁ బ్రాససమము
పరఁగనరసింహ వాపదము వైకొనుము.

గురులఘు విశదము.

తే. విను విసర్గలు దీర్ఘముల్ ద్వివిధములుగ
నూదిపలికెడి వర్ణంబు లూనర నివియు
గురువులనఁదగు లఘువులు కుఱుచలుగను
బలుకు వర్ణంబులవియగుఁ బంకజాక్ష.

Colophon :

గద్య. ఇది శ్రీ మన్మాలె కొండ నృసింహావరప్రసాదలబ్ధ కవితా విశేష శ్రవణానందభరితాంతఃకరణీకృతాశేషవిద్వజ్జన వెల్లటూరి వెంగనామాత్య పుత్రలింగయ మంత్రి ప్రణీతంబైన సరసాంధ్ర వృత్త రత్నాకరంబను లక్షణ లక్ష్యప్రసంగంబగు ఛందంబునందు మధుర మాలా వృత్తంబులు సహచతుర్విధ దండకంబులు నన్నదిచతుర్థాశ్వాసము సంపూర్ణము.

(వి-వి.)—

అసమగ్రము. మొదటి నుండి నాల్గాశ్వాసములు సమగ్రముగా నున్నవి. ఐదవ యాశ్వాసమునఁ గొంతగలదు. వ్రాఁత బాగుగా లేదు. తప్పు లెక్కువ. శైథిల్యము లేదు. గ్రంథపాతములు అల్పముగాఁ గలవు.

'మాల్యాద్రి నృసింహచ్ఛందమని నామాంతరముగల యీ ఛందో గ్రంథమున నిందుఁగల నాల్గాశ్వాసములలోను, నిర్వదియాఱు ఛందస్సులలోను బుట్టినవృత్తములు గొన్నియు, నింకను మాత్రావృత్తములును, జాతులు, నుపజాతులును, సూర్యచంద్రేంద్ర గణఘటితములయిన దేశి వృత్తములును, మొదలగు వాని లక్షణములును యతిప్రాస లక్షణములును, నందుకు నితర గ్రంథములనుండి కొన్ని లక్ష్యములును ఉపరింపఁబడినవి.

గ్రంథకర్త వెల్లటూరి లింగనమంత్రి. వెంగనామాత్యుని కుమారుఁడు. మాల్యాద్రి నృసింహస్వామి భక్తుఁడు. ఈ కృతి ఆ నృసింహస్వామికే సమర్పింపఁబడినది. మాల్యాద్రినే మాలెకొండ యందురు. అది నెల్లూరు జిల్లా కందుకూరు తాలూకాలో నున్నది.

ఇందీ యితర గ్రంథము గలదు.

86 ఆంధ్రభాషా భూషణము.

No. 1321. సరసాంధ్ర వృత్తరత్నాకరము.

SARASĀNDHRAVṚTTARATNĀKARAMU.

Substance, palm-leaf. Size, 18⅛ × 1¼ inches. Pages, 49. Lines, 8 on a page. Character, Telugu. Condition, injured. Appearance, old. Mode of writing, not bad but not free from mistakes.

Begins on fol. 1 (*a*). The other work herein is Āndhrabhāṣā bhūṣaṇamu 25 (*b*).

Incomplete.

Same as the above.

(వి-వి.)—

అసమగ్రము. వ్రాఁత యొకమాదిరిగా నున్నది. నిర్దుష్టము గాదు. శైథిల్యము గ్రంథపాతములు గలవు.

పూర్వమునోలె.

ఇది పూర్వవర్ణిత ప్రతికిది మాతృకయు నగును.

ఇందీ యితర గ్రంథము గలదు.

25*b* ఆంధ్రభాషా భూషణము.

No. 1322. సులక్షణసారము.

SULAKṢAṆASĀRAMU.

Substance, paper. Size, 8⅜ × 6¾ inches. Pages, 58. Lines, 30 on a page. Character, Telugu. Condition, very much injured. Appearance, old. Mode of writing, not good and contains mistakes.

Begins on fol. 1*a*. The other work herein is.—Rūpāvatīcaritra 31 (*a*).

Almost complete.

A work on prosody, in 9 chapters describing Gaṇa, Yati, Prāsa, Samavṛtta, etc. Several stanzas are taken from Sanskrit and Telugu works by way of illustration.

Lingamakunta Rāmakavi is the author. Timmāmba and Lakṣmaya were his parents. Rāmakavi the author of Matsya and Vāmana purāṇās was his elder brother. Lingamakunṭa, close to Gundlakamma river in Guntur district was his native place. He was a pupil of Cikkayabhaṭṭāraka who was the teacher also of Tenāli Rāmaliṅga.

Beginning:

శ్రీవనితాసమభూతన
యావత్కోజార్ద్రకుంకు మాంకితవక్షుఁ
భావన తరచారిత్రుని
సేవించెదఁ జదలువాడ శ్రీరఘురాముఁ.

సీ. శ్రీవైష్ణవహితుండఁ జికటయభట్టారు
శిష్యుండఁ గవితా విశేష శేష
తులితసర్వార్య పౌత్రుండఁ లక్ష్మయకుఁ ది
మ్మాంబకుసుతుఁడఁ బేరనకు మాచ
నకు రామకవివరునకు ననుజన్ముఁడ
నారామకవి చెప్పినట్టి మహిత
మత్స్యపురాణ వామనపురాణాది స
త్కృతులకెల్ల లేఖకుఁడ వృద్ధ
కుండికాతీర లింగమకుంట నామ
పట్టణస్థితికుండ సౌభాగ్యయుతుఁడ
నాదిశాఖా ప్రవర్తన మమరువాఁడఁ
గాశ్యపసగోత్రుఁడను దిమ్మకవిని నేను.

క. లక్షణశాస్త్రము లెల్లఁబ
రీక్షించుటఁ గొంతగొంత యెఱిఁగినవాఁడన్
లాక్షణికాదులు మెచ్చను
లక్షణసారంబొనర్తు లక్ష్యము లమరన్.

తే. కొందఱెంచులక్షణములు కొంద ఱెంచ
రందరును నెంచునవికొన్ని యవియునవియుఁ
దొరయఁగాఁగూర్చి కవిసమ్మతులను వ్రాయు
దొకటికొకటికి సంస్కృతాంధ్రోక్తులెనయ.

తే. గ్రంథసామగ్రి గలుగుటఁ బ్రతిపదమున
కన్నిలక్షణములు వ్రాయుదనిననందు
గ్రంథవిస్తారమగుఁగానఁగవిత సూత్ర
మెన్నిఁటను దేఁటపడు నన్నియే లిఖింతు.

End:

విజయమంగళము—

ద్విగుణతురగ వల్గనము మతించి నాల్గు విశ్రమముల
ధీరవిజయమంగళంబు దేరునిట్లు పదయుగమున.

గతిరగడ—

దగతి దశలఘుయతింబరగు నొకక్కడ
  నిరువదిలఘువుల వసియించుఁగావ్యులు పొగడ

* * * *

ఇతి జాతి ప్రకరణం సమాప్తమ్.

* * * *

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁత మంచిదిగాదు. తప్పులు చాలఁ గలవు. శైథిల్యము, గ్రంథపాతములు గలవు.

ఇది, సంజ్ఞా, గణ, ప్రాస, యతి, సమవృత్త, షట్ప్రత్యయ, విషమవృత్త, మాలావృత్త, జాతు, లను తొమ్మిది ప్రకరణములుగాఁ గల ఛందోలక్షణ గ్రంథము. ఇందు ప్రాచీన సంస్కృతాంధ్ర గ్రంథముల నుండి పెక్కు పద్యములు లక్ష్యములుగాఁ గొనఁబడినవి.

లింగమకుంట తిమ్మకవి యేతద్గ్రంథకర్త. తిమ్మాంబా లక్ష్మయ లీతని తల్లి దండ్రులు; మత్స్య వామనపురాణములు రచియించిన రామకవి యీతని యన్న. తత్కృతుల కీతఁడే లేఖకుఁడుగా నుండెనట! గుంటూరు మండలమున గుండ్లకమ్మనది దరినున్న లింగమకుంట యీతని నివాసస్థలము. చిక్కయ భట్టరీతని గురుఁడు. తెనాలి రామలింగ కవికూడ నీ చిక్కయ భట్టారకుని శిష్యుఁడే.

ఇందీ యితర గ్రంథముగలదు!—31*a* రూపవతీ చరిత్ర.

No. **1323.** సులక్షణ సారము.

SULAKṢAṆASĀRAMU.

Substance, paper. Size, 9¾ × 6⅛ inches. Pages, 298. Lines, 15 on a page. Character, Telugu. Condition, very much injured. Appearance, very old. Mode of writing, fair but contains mistakes.

Incomplete.

Breaks off in the middle of Yatiprakaraṇa. A copy of this work has been preserved in MS. No. 1326. But that copy is not so accurate as this. This copy seems to have been specially prepared for Mr. Brown.

Same work as the above.

(వి-వి.)—

అసమగ్రము. గ్రంథారంభము కొంత లే[illegible] మునఁ గొంత దాఁకఁగలదు. వ్రాఁత తిన్ననిది. [illegible] తములు పాడిపాడియై పోయినవి. శైథిల్యము గ్ర[illegible] లేనన్ని గలవు.

పూర్వమువోలె.

నె 1326 రు పుస్తకము దీని ప్రతిక.

No. 1324. సులక్షణసారము.

SULAKṢAṆASĀRAMU.

Substance, palm-leaf. Size, 11⅝ × 1¼ inches. Pages, 16. Lin[es, 5 on a] page. Character, Telugu. Condition, injured and worm eat[en. Appear]ance very old. Mode of writing, bad. Contains mistakes.

Incomplete.

Breaks off in the middle of Avatārika.

Same work as the above.

(వి-వి.)—

అసమగ్రము. గణా క్షురస్వరూప నిరూపణమున నించుక పట్టు గలదు. వ్రాఁత మంచిదిగాదు. తప్పులున్నవి. శైథిల్యము గ్రంథ పాతములు లేవు.

పూర్వమువోలె.

కాని పెక్కులు భేదములున్నవి. ఇది సంక్షిప్తముగా నున్నది.

No. 1325. సులక్షణసారము.

SULAKṢAṆASĀRAMU.

Substance, palm-leaf. Size, 16¼ × 1⅜ inches. Pages, 94. Lines, 5 on a page. Character, Telugu. Condition, very much injured. Appearance very old. Mode of writing, not good and contains mistakes.

Incomplete and imperfect; breaks off in the beginning of Yatiprakaraṇa.

Same work as the above

ద్విరద

ద్విరగ్రము. యతిప్రకరణమునఁ గొంతదాఁకఁ గలదు. వ్రాఁత

ఏ. తప్పులున్నవి. శైథిల్యము గ్రంథపాతములు గలవు.

్రము వోలె.

వ.ని యిందు భిన్న పాఠములున్నవి సులక్షణ సారము వ్రాఁత

లు భిన్నభిన్న విధముల నున్నవి

No. 1327. సులక్షణసారము.

SULAKṢAṆASĀRAMU.

Substance, paper. Size, 12 × 9¾ inches. Pages, 88. Lines, 20 on a page. Character, Telugu. Condition, injured. Appearance, new. Mode of writing, fair but full of mistakes.

Incomplete and imperfect. This was copied from MS. described under No. 1323.

Same work as the above.

(వి-౧.)—

అసమగ్రము. యతి ప్రకరణములోని వృద్ధి యతిదాఁకఁ గలదు. వ్రాఁ.. తిన్ననిదే కాని తప్పు లెక్కువ. శైథిల్యము లేదు. గ్రంథపాతములు గలవు.

పూర్వమువోలె.

ఇది నె 1323 రు ప్రతికిఁ బుత్రిక. ఈ సులక్షణసార ప్రతులు ఒకదాని కొకటి పోలిక యున్నవి. గ్రంథము చాల సాంకర్యమును బొందినది.

No. 1328 సులక్షణసారము.

SULAKṢAṆASĀRAMU.

Substance, palm-leaf. Size, 16 × 1⅝ inches. Pages, 45. Lines, 9 on a page. Character, Telugu. Condition, injured. Appearance, very old. Mode of writing, good, contains mistakes, but with better readings.

Incomplete.

Breaks off in the beginning of Satpratyaya prakaramu.

Same work as the above.

(వి-వి.)—

అసమగ్రము. షట్ప్రిత్యయ ప్రకరణారంభముదాఁక గలదు. వ్రాఁత మంచిది. తప్పు లున్నవి. శైథిల్యము. గ్రంథపాతములు లేవు. ఈ ప్రతి కొంత సరియైనదిగా నున్నట్టున్నది.

పూర్వము వోలె.

కాని పూర్వపువానితోఁగొంత భేదమునుగలదు.

No. 1928. సులక్షణసారము.

SULAKṢAṆASĀRAMU.

Substance, paper. Size, $10\frac{1}{2} \times 8\frac{1}{4}$ inches. Pages, 20. Lines, 20 on a page. Character, Telugu. Condition, good. Appearance, not old. Mode of writing, good but contains mistakes.

Begins on fol. 1*a*. This contains also ten pages of English translation by C. P. Brown.

Incomplete.

Same work as the above.

(వి-వి.)—

అసమగ్రము. ఆరంభభాగము లేదు. వ్రాఁత మంచిది. తప్పులు గలవు. శైథిల్యము లేదు. గ్రంథపాతములు గలవు.

పూర్వమువోలె.

ఆంధ్ర పద్యములకు ఇంగ్లీషు పరివర్తనము బ్రవునుదొరగారు వ్రాసినదితుదిని 10 పత్రములలో గలవు.

No. 1929. లక్షణ దీపిక.

LAKṢAṆA DĪPIKA.

Substance, paper. Size, $12\frac{3}{8} \times 8\frac{3}{8}$ inches. Pages, 483. Lines, 24 on a page. Character, Telugu. Condition, injured. Appearance, old. Mode of writing, fair but not free from mistakes.

Begins on fol. 168. The other works, herein are :—
Kaviśirō bhūṣaṇāmu 1*a*, Andhrabhāṣā bhūsanamu 100 *b*.

Complete.

Deals with various topics bearing on Grammar, prosody and poetics. The name of the author is not known. It may be surmised that one Vārtākavi Raghunathaya referred to in other works on poetics, as the author of Lakṣaṇadīpika is the author of this work.

Beginning:

క శ్రీరామారమణుండు (ణీయు)ను
మారామారమణు, వాగ్రమాహృదయేశుఁ,
గౌరిముఱారిఁబురారి న
ఘారివ్యాపీ కేశు నీశుసజుఁగొల్తు మదిన్.

క. శ్రీపూర్తి వెలయఁగబ్బము
లేపున రచియించువారలెల్లను బ్రతిభా
నైపుణ్యమెసగ లక్షణ
దీపికతగఁజూచి కవితఁ జెలియఁగవలయున్.

క. లక్షణశాస్త్రములెల్లఁ బ
రీక్షించుట కొంతకొంతయెఱిఁగినవాఁడన్
లాక్షణికానుగ్రహాతను
లక్షణ దీపిక యొనర్తు లక్ష్యములలరన్.

* * * *

End:

ధూర్త ప్రయోగము.

గీ. గ్రహము ములికి గణము గరి యక్షరము పింజె
పద్య మెసగ కోల సోద్యమైన
జిహ్వ విల్లు నలుక శింజిని లక్ష్యంబు
ధూర్తజనుఁడు సుకవివార్త జోదు.

క. శంకింపక సభలోదు
శ్శంకలుగావించి కేలుసఱచుచు సారెం
గొంకక కేరెడు హీనుని
నంకింపఁగఁ గవి పిశాచ మండ్రు ధరిత్రిన్.

క. ప్రకటిత లక్షణ లక్ష్యము
లొకయింతయుఁ దెలిసి తెలియకొగి దుశ్శంకల్
ప్రకటించు హీనమనుజునిఁ
గుకవి పిశాచంబటండ్రు కోవిదులెల్లన్.

గీ. అద్దమునఁగరి గాన్పించునట్టిపగిది
నంచితంబుగఁ గవితాప్రపంచ లక్ష
ణంబులన్నియు నిందె యున్నవి గణించి
తెలియ ఘటనాఘటన శక్తిగలుగుఁగృష్ణ.।

క. శ్రీరుక్మకాంతిచేలా
నారద సంగీతలోల నరవరపాలా
వారిజభవనుతశీలా
శ్రీరమ్య కృపాలవాల శ్రీగోపాలా !

* * * * *

Colophon:

ఇది శ్రీమ దుభయకవిసమ్మత సర్వలక్షణ సారసంగ్రహాంబుగు లక్షణ దీపికయను గ్రంథంబునందు పంచాశద్వర్ణోద్భవంబును,' అచ్చు హల్లుల సంగతులును ఓంకార ప్రభావంబును, శ్రీకారమహిమయు, ప్రయోగ సిద్ధాక్షరంబులు, ప్రయోగనిషిద్ధాక్షరంబులు పంచాశద్వర్ణాధి దేవతలు, తత్ఫలంబులు, పృధివ్యాది పంచభూత భీజాక్షరంబులు, తత్ఫలంబులు శ్వేతారుణపీతనీల వర్ణాక్షరంబులు బ్రహ్మక్షత్రవిట్ఛూద్రా న్వయాక్షరంబులు పంగు బధిర మూక కాణాక్షరంబులు సురనరతిర్య గ్గౌరవగత్యక్షరంబులు అల్పప్రాణ మహాప్రాణ ఘోషాక్షరంబులు, విషామృతాక్షరంబులు సమముఖ పార్శ్వముఖోర్ధ్వముఖాక్షరంబులు, తత్ఫలంబులు, స్త్రీపున్నపుంసకాక్షరంబులు సూర్యాది నవగ్రహాధిష్ఠితాక్షరంబులు దేవతావాచక భద్రవాచక శబ్దంబులు, మాతృకార్చన విధానంబును, తత్ప్రయోగలక్ష్యంబులు గురులఘుసంజ్ఞలు, మగణాద్యష్టగణోత్పత్తియు తదధిదైవత కాంతినక్షత్రగ్రహ రాశియోనికుల గోత్రరస జనక యామ దేశస్వరవస్త్ర గంధమాల్యాభరణంబులును, తత్ప్రయోగోదాహరణలు, గణవిరోధంబులు, గణానుకూలంబులు గణప్రభావంబులు నవరసాధి దైవతంబులు, రసవిరోధంబులు, రసానుకూలంబులు నక్షత్రవిరోధంబులు నక్షత్రానుకూల్యంబులు దగ్ధజ్వలిత ధూమితవ్యాధి నిర్జీవ సజీవ నక్షత్రంబులు, నామ నక్షత్రంబులు రాసు లేర్పఱచు లక్షణంబులు, రాశ్యధిపతులు, రాశివిరోధంబులు, రాశిమిత్రతలు షష్ఠాష్టక వైరంబులు, రాశి పొంతనంబులు గ్రహమైత్రులు గ్రహసమతలు, గ్రహ శాత్రవులు, అన్యోన్యమిత్రులు, అన్యోన్యసములు, అన్యోన్యశాత్రవులు, సమమిత్రులు, సమశాత్రవులు, గ్రహచేష్టలు, గ్రహవీక్షణములు, గ్రహోచ్చలు,

తన్నిచలు, తత్ఫలంబులు, గ్రహావర్ణంబులు, గ్రహకాంతులు, పున్నపుం సక స్త్రీగ్రహంబులు, చతుర్విధ పాంతనంబులు, పంచతత్త్వ వేళలు, పంచస్వర వేళలు, సత్త్వరజస్తమోగుణ వేళలు, తత్ప్రయోగ గణాంబులు, గాసులు తత్ఫలంబులు నాందీపద్య లక్షణంబులు, కవిస్వరూపంబును కవులనామంబులునుంకృతినాయకుల వైచక్షణ్యంబును, చతుర్విధ కవన చాతుర్యంబులును, మహాప్రబంధ లక్షణంబును, క్షుద్రప్రబంధ మార్గంబును, చతుష్షష్టి విశ్రమ భేదంబులును, చతుర్వింశతిప్రాస ప్రయోగంబులును, సమవృత్తాధికారంబును, విషమవృత్త ప్రకరణంబును, మాలావృత్తచయంబును నవవిధ దండక భేదంబులును, జాతిప్రకరణంబును, చతుర్దశ కందభేదంబులును, ఆర్యాకందభేదంబులును, ఆర్యాగీతులును వైతాళీయాకర భేదంబులును, ఏకపద ద్విపద త్రిపద చౌపద పంచపాదిషట్పదాష్ట పదంబుల లక్షణంబులును, నవవిధ గీతులును, ద్వాదశవిధ సీసపద్యంబుల లక్షణంబులును, నవవిధ రగడ భేదంబులును, తదుదాహరణ లక్షణంబులును, చిత్రకవిత్వ మార్గంబును, యక్షగాన లక్షణంబును, పద లక్షణంబును, సిద్ధ సాధ్య సుసిద్ధారిచక్ర లక్షణంబును, తత్ఫల నిర్ణయ మహాకవి ప్రయోగంబులు ప్రస్తారాదిషట్ప్రత్యయంబుల లక్షణంబును, రేఫశకటరేఫలభేద విచక్షణతయు తల్లక్ష్యంబులు గలుగునది సర్వంబునేకాశ్వాసము.

సమగ్రము. వ్రాఁత మంచిది. తప్పు లున్నవి. శైథిల్యము లేదు. గ్రంథపాతములు లేవు.

ఛందోవ్యాకరణ కావ్యలక్షణాది విషయములుగల యీ ప్రశస్త లక్షణ గ్రంథమున, మీఁదిగద్యమున పేర్కొనఁబడిన విషయము లెల్లఁ గలవు. దీనికర్త (పేరెఱుఁగరాదు.) ఇతర లక్షణ గ్రంథములందు 'వార్తాకవి రఘునాథయగారి లక్షణదీపిక' అని పేర్కొనఁబడు లక్షణ దీపిక యిదియగునేమో! దీని కర్తపేరిందుఁగానరాదు. ఇందు ప్రాచీనాంధ్రగ్రంథములనుండి లక్షణములును లక్ష్యములునుగూడఁ గైకొనఁబడినవి.

ఇందీ యితర గ్రంథములున్నవి :—

1(a) కవి శిరోభూషణము. 100(b) ఆంధ్రభాషా భూషణము..

No. 1330 ENTIRE GRAMMAR OF TELUGU.

Substance, paper. Size, 12⅝ × 8 inches. Pages, 531. Lines, 33 on page. Character, Telugu and English. Condition, fair. Appearance old. Mode of writing, good.

Complete.

A Grammar of the Telugu language purporting to explain in English the language used in daily business, the poetical dialect and the prosody; by Charles Philip Brown of the Madras Civil service. A brief account of the work as well as of the author is to be seen in his numerous notes and prefaces. The work is intended only for English knowing men who wish to study Telugu language.

సమగ్రము. మార్పులనేకములున్నవి. 1837 వ సం॥ మార్చి యందారంభింపబడిన శుద్ధప్రతిలేఖనమును బ్రౌను దొరగారే ముగించిరట. దీనికి సంబంధించిన విషయము లనేక మక్కడక్కడ వ్రాయబడియున్నది.

ఇది యాంగ్లేయమున బ్రౌను దొరగారిచే వ్రాయబడిన యాంధ్ర వ్యాకరణము. ఇది విదేశీయులు తెలుగు తెలిసికొనుటకు మాత్రముప యోగపడును.

Beginning :

Vowels.

అ ఆ ఇ ఈ ఉ ఊ ఋ ౠ ఌ ౡ ఎ ఏ ఐ ఒ ఓ ఔ

Consonants.

		Hard.	Aspirate.	Soft.	Aspirate.	
Class	1	క	ఖ	గ	ఘ	Nasal ఙ or ం Thus అఙ్క, అంక, అఙ్గ, అంగ.
,,	2	చ	ఛ	జ	ఝ	ఞ or ం అఞ్చ, అంచ, అఞ్జ, అంజ.
,,	3	ట	ఠ	డ	ఢ	ణ or ం అణ్ట, అంట, అణ్డ, అండ.
,,	4	త	థ	ద	ధ	న or ం అన్త, అంత, అన్ద, అంద.

		Hard.	Aspirate.	Soft.	Aspirate.		
Class	5	ప	ఫ	బ	భ	మ or ం	అమ్ప,
						అంప,	అమ్బ,
						అంబ.	

య ర ల ళ వ శ ష స హ ః క్ష శ్రీ

End :

When ః Visargah as substitute for R is followed by any Vowel, by H or by a sonant consonant, it is restored to its former state : i.e., becomes R. Thus అంతః గతః becomes అంతర్గతః.

